

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 10 | ఆగస్టు | 2025 | పేజీలు : 15


# ఆత్మీయ వేడుక



### వెల్లి విరిసిన ఆనందం

### ఘనంగా రక్షా బంధన్

### సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణిలు







**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 09, మేజర్ న్యూస్....** అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల అనుబంధాల వేడుక రాఖీ ని శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని చెల్లి రాఖీ కడితే ,సోదరులు కట్నకానుకలు ఇచ్చి సౌభాగ్యంగా ఉండాలని దీవించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఆడ పడుచులతో మిగతా 2లో..

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్



4 లో

## తమ్ముడి మృతి రాఖి కట్టిన 5గురు అక్కలు





కేసముద్రం, ఆగస్టు 9, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో రాఖీ వేడుక రోజు మృతి చెందిన తమ్ముడి మృత దేహానికి రాఖీ కట్టిన అక్కలు.మండల కేంద్రానికి చెందిన సుంకర బోయిన యాకయ్య (50) అనారోగ్యంతో రాఖీ రోజు మృతి చెందడంతో మృతుని 5 అక్కలు తమ్ముడి ఇంటికి చేరుకొని తమ్ముడి మృత దేహానికి చివరి సారిగా రాఖీ కట్టారు.అంత్య క్రియలకు హాజరైన బంధువులు... గ్రామస్తులను కంట తడి పెట్టించింది.

# శ్రీ భద్రకాళీ శరణం మమ

### అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

### ముగిసిన పవిత్రోత్సవాలు

7 లో



# రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి సీతక్క

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు రక్షాబంధన్ కట్టిన మంత్రి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 9 (మేజర్ న్యూస్): రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. అలాగే రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి మంత్రుల నివాస సముదాయంలో ఆయనకు రాఖీ కట్టారు. ఒకరికొకరు







మంత్రి సీతక్క రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క తనకు సొంత సోదరి లాగా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. మినిస్టర్ క్వార్టర్స్ లో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపిన స్పీకర్, ఏఐసిసి సెక్రెటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల సహ ఇంచార్జి విశ్వనాథన్ కి, ఏఐసిసి తెలంగాణ పూర్వ ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే, తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం లకు రాఖీ కట్టిన



## ఆత్మీయ వేడుక



మొదటి పేజీ తరువాయి..

ఇళ్ల న్ని కళకళలాడాయి. సోదరులకు రాఖీ కట్టేందుకు దూర ప్రాంతాల్లోని తోబుట్టువులు ఒక రోజు ముందుగానే పుట్టింటికి చేరుకున్నారు. సోదరుడి వద్దకు రాలేని వారు పోస్టు ద్వారా రాఖీలు పంపి ప్రేమ ను చాటుకున్నారు.రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకుని మిఠాయి, పూలు, పండ్లు రాఖీ కొనుగోలు దుకాణాల్లో వ్యాపారాలు జోరుగా సాగాయి.

### సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు, మేయర్...

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం మంత్రులు సీతక్క, కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టి సకల సౌభాగ్యాలతో అయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగాఉండాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రయాణీకులతో కిక్కిరిసిన బస్టాండ్‌లు...

రాఖీ పండుగ సందర్భంగా ఆర్టిసి ప్రయాణ ప్రాంగణం ప్రయాణీకులతో కిక్కిరిసి పోయాయి. ఉచిత ప్రయాణం కావడంతో పాటు ఇంటిల్లిపాది ప్రయాణాలు చేస్తుండడంతో ఆర్టిసి ప్రాంగణాలు జాతరను తలపించేలా ఉన్నాయి. రాఖీ పండుగ నేపథ్యంలో సొంత గ్రామాలకు రాఖీలు కట్టడానికి భారీగా ప్రజలు చేరుకోవడంతో ఆర్టిసి ప్రయాణ ప్రాంగణాలు ప్రయాణీకులతో కిక్కిరిసి పోయాయి.

## రెడ్డి గాండ్ల కులానికి న్యాయం చేయాలి

### కుల సమావేశంలో చల్ల నారాయణ రెడ్డి డిమాండ్

కాటారం 9 మేజర్ న్యూస్ సూర్య : రెడ్డి గాండ్ల కులానికి న్యాయం చేయాలని చల్ల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1974 సంవత్సరం అంతకు పూర్వం నుండి కూడా మా కులస్తులు మంథని తాసిల్దార్, మహదేవపూర్ తహసీల్దార్ కార్యాలయాల నుండి గాండ్ల బీసీ (బి), సీరియల్ నెంబర్:06 కుల సర్టిఫికెట్లు పొందినట్లు తెలిపారు . దీని ద్వారా మా కులస్తులు విద్యా,ఉద్యోగ,రాజకీయ,ఇతర రంగాలలో అనేక ప్రయోజనాలు పొందినట్లు పేర్కొన్నారు. రెడ్డి గాండ్ల కులము నుండి బీసీ రిజర్వేషన్ లో ధన్వాడ నుండి సర్పంచ్ గా చల్ల నారాయణ ,ఎంపీపీగా బొమ్మన జగన్మోహన్ రెడ్డి, చల్ల సుజాత అయిత ప్రకాశ రెడ్డి,వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి,జడ్పిటిసి గా చల్ల నారాయణ, చల్ల తిరుపతయ్య, సర్పంచులుగా బండం ఎల్లారెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, చినాల బ్రహ్మ రెడ్డి, తేప్పల దేవేందర్,చల్ల రాజవ్వ తదితరులు ఎన్నికలలో పోటీచేసి గెలిొచినట్లు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య పదవిలో ఉన్నప్పుడు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గాండ్ల (రెడ్డిగాండ్ల )కులస్తులందరూ సుమారు 500 మంది వరకు హైదరాబాదుకు పోయి అప్పటి ముఖ్యమంత్రిని రోశయ్య ని కలవగా రెడ్డి గాండ్ల వాళ్ళు గాండ్ల కులస్తులే అని వారికి బీసీ సర్టిఫికెట్ లు జారీచేయవలసిందిగా కలెక్టర్ లకు బీసీ వెల్ఫేర్ నుండి ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా మళ్ళీ బీసీ సర్టిఫికెట్లు ముఖ్యమంత్రి అందరికీ ఇప్పించినారు. మళ్లీ శ్రీధర్ బాబు వేరేకులం వాళ్ళతో అభ్యంతరం చేయించి ఆ సర్టిఫికెట్ లు ఇవ్వకుండా ఆపినట్లు ఆరోపించారు . శ్రీధర్ బాబు ,మీకు



మా గాండ్ల (రెడ్డిగాండ్ల )కులస్తులందరూ శ్రీ పాద రావు మూడుసార్లు, మిమ్మల్ని ఐదు సార్లు ప్రతి ఎలక్షన్లో 75 శాతం మంది మీకు ఓట్లు వేసి గెలిపించినట్లు తెలిపారు . రెడ్డి గాండ్ల కులస్తులు అయిత ప్రకాష్ రెడ్డి చైర్మన్ అయిన సందర్భంగా జరిపిన కులసన్మాన సభలో మీరు ముఖ్య అతిథిగా వచ్చి మా కులస్తులందరికీ బీసీ సర్టిఫికెట్లు ఇప్పిస్తానని నిండు సభలో హామీ ఇచ్చారు. మహాదేవపూర్ లో స్కూలు ఫంక్షన్ కి వచ్చి అక్కడ కూడా మాట ఇచ్చినారు. మాట ఇచ్చి ఎనిమిది నెలలు అవుతున్నది.ఎందుకు కాలయాపన చేస్తున్నారు? ప్రభుత్వంలో సెకండ్ పొజిషన్లో ఉండి కూడా మా కులం సమస్యపై ఎందుకు స్పందించడం లేదు?, మీరు తలుచుకుంటే బీసీ కమిషన్ కు చెప్పి పని చేయించవచ్చు . ఇప్పటికే విద్యార్థులు చాలా భవిష్యత్తును కోల్పోతున్నారు. విద్యాలయాల్లో సీట్లు రాక చాలా నిరుపేదలు చదవలేక పోతున్నారు . గాండ్ల (రెడ్డి గాండ్ల) కులస్తులకుబిసి సర్టిఫికెట్లు ఇప్పించి రుణం తీర్చుకుంటావో?.. లేదా దోషిగా నిలబడతావో?. మీరే తేల్చు కోవాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు .. ఈ సమావేశం కార్యక్రమంలో బొమ్మన భాస్కర్ రెడ్డి , వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, సూరం మహేష్, చీర్ల తిరుపతిరెడ్డి, గండు మల్లారెడ్డి, కంకణాల మల్లారెడ్డి ,చీర్ల అశోక్ రెడ్డి , పోటు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్లకై ఢిల్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే మురళీ నాయక్

## శాలువకప్పి కృతజ్ఞతలు తెలిపిన బిసి నేతలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 9,మేజర్ న్యూస్ (సూర్య): బీసీ రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీ నడిబొడ్డున గళం విప్పిన మానుకోట శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ను రాష్ట్ర బిసి నేత శంతన్ రామరాజు వారి స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బొకే అందజేసి శాలువకప్పి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ ఉద్యమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ పోరాటం బిసిలపట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని కొనియాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బిసి కులగణ ద్వారా 42శాతం రిజర్వేషన్లకోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నాడు. నియోజకవర్గంలో ఎంత పనివత్తిడి వున్నా బిసి నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే చేసిన పోరాటం పట్ల ఈప్రాంత బిసి సబ్బండ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నాడు.నాలుగు నెలలుగా రాష్ట్రపతి వద్ద బిసి బిల్లు పెండింగులో ఉండడం సిగ్గుచేటన్నాడు. ఈవిషయమై కాంగ్రెస్ నేతలకు రాష్ట్రపతి అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టని అన్నాడు. బిసి సమాజాన్ని బీజేపీ ఇంకెంతో కాలం మొసంచే యజాలదని అన్నాడు. దేశ ఆర్థికరంగానికి వెన్నెముకగా ఉన్న బిసిలు బిజెపి కుట్రలను గమనిస్తున్నారన్నాడు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వెంటే బిసి సమాజం ఉంటుందని అన్నాడు. బిసిలకు శత్రువులేవరో మిత్రులెవరో మొన్నటి ఢిల్లీ ధర్నాతో దేశవ్యాప్తంగా బీసీలకు తెలిసిపోయిందని అన్నాడు. బీసీలంతా చేయిచేయి కలిపి కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సల్వాది దిలీప్, కమ్మగాని కృష్ణమూర్తి, తెలంగాణ ఉద్యమకారుని చంద్రలేఖ రామరాజు తదితరులు పాల్గొన్నారు.





## శ్వేతార్కలో ఘనంగా సంతోషిమాత జయంతి

### శ్రవణా నక్షత్ర పూజలు



వరంగల్ లీగల్: 9 ఆగస్టు: మేజర్ న్యూస్ (సూర్య): స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో రాఖీ పండుగసందర్భంగా దేవాలయంలో కొలువై ఉన్న సకల శుభాలు కలిగించే శ్రీ సంతోషిమాత అమ్మవారికి శనివారం విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం చదువుల గురువు హయగ్రీవ స్వామి వారికి పంచామృతాభిషేకాలు, పూజలు, మూలమంత్ర హవనాలు నిర్వహణ అనంతరం శ్రావణ మాస శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఈ క్రమంలో ఆయా దేవతామూర్తుల మూలమంత్ర హవనాలు, అలంకరణ, హారతి,తీర్థ ప్రసాద వితరణ, అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవన్లో అన్నదానాన్ని నిర్వహించారు.పురాణంలో గణపతి స్వామి వారికి సంతోషిమాత అమ్మవారు రాఖీ కట్టినట్లుగా తెలుస్తోంది. దేవాలయ అర్చక బృందం, అభిషేక, పూజ, హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, దేవాలయ మేనేజర్ లక్క రవి, దుర్గం సుధీర్, శ్రీనివాసరావు,కార్యకర్త గంటా సీనమ్మ తదితరులు హాజరయ్యారు.

## సీఎం కు రాఖీ కట్టిన బీమగాని సౌజన్య



గీసుగొండ ఆగస్ట్ 09 మేజర్ న్యూస్ (సూర్య): రాఖీ పౌర్ణమి వేడుకల్లో అక్కా, చెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టి మంగళహారతులు పాడుతున్నారు. అనంతరం స్వీట్లు తినిపిస్తూ వారి నుంచి కట్న కానుకలు స్వీకరిస్తున్నారు.కాగా శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గీసుగొండ మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## కాట్రపల్లిలో వర్షాలు పడాలని కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు



రాయపర్తి ఆగస్టు 9 మేజర్ న్యూస్ సూర్య : మా గ్రామాలలో వర్షాలు లేక రైతన్నలు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గ్రామస్తులు శనివారం గ్రామంలోని పెద్ద చెరువు మీద ఉన్న వనదేవతలు అయినా ముత్యాలమ్మ ఎల్లమ్మ మైసమ్మ పోచమ్మ మారెమ్మ ఏడుపాయల దుర్గమ్మ కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలోని తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య ఆధ్వర్యంలో పసుపు కుంకుమ తో పాటు కొబ్బరికాయలను కట్ట మైసమ్మకు నైవేద్యముగా సమర్పించి గ్రామస్తులు కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు సమర్పించుకున్నారు శనివారం రాఖీ పౌర్ణమి కావడంతో భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చి వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామాలు పాడిపంటలతో పచ్చని పొలాలతో సస్యశ్యామలంగా ఉండాలని ఆ మైసమ్మ తల్లిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గిరుక సురేష్ ఎండి అన్వర్ చిడిమిళ్ళ అశోక్ మొర్రి రాజేందర్ గుమ్మడి రాజు శీను పిండి పొలు బిక్షపతి మంగలి గోపాల్ అలియాస్ రాజయ్య భువనగిరి ఉప్పలయ్య గుండ్లపల్లి భాస్కర్ యువరాజు తదితరులు కట్టమైసమ్మను వేడుకున్నారు




## అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్

### మల్హర్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హర్, ఆగస్టు 09 మేజర్ న్యూస్ సూర్య : మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన తాడిచర్ల లో రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో ఉదయం నుంచే హనుమాన్ సెంటర్ లోని దుకాణాల్లో మహిళలతో సందడి నెలకొంది. పండుగ నేపథ్యంలో మంథని ఆర్టీసీ అధికారులు తాడిచర్ల మీదుగా మల్లారం, పెద్దతూండ్ల గ్రామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు మంథని, గోదావరిఖని, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ తదతర పట్టణాలకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కోన్నారు. ఉదయం 6 గంటల నుంచే ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. తాడిచర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ అనుబంధాలకు, ఆత్మీయతకు ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే ఆత్మీయ బందమని ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నామని కష్ట సుఖాల్లో తోబుట్టువులందరు కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. పండుగను పురస్కరించుకుని పలు పార్టీల నాయకులకు పలువురు మహిళా నాయకురాళ్ల రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారంవరంగల్ నగర మేయర్ గుండు సుధా రాణి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సితక్కతో కలసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని హైద్రాబాద్ లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీ కట్టి, ఆయుష్మాన్ భవ మరియు ఆయురారోగ్యాలతో ఆయన ప్రజాసేవ మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్

కన్నాయిగూడెం, ఆగస్టు 09(మేజర్ న్యూస్ సూర్య): నేడు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్ అన్నారు.శనివారం రోజున సమ్మక్క



సాగర్, దేవాదుల పంపు హౌస్ వద్ద ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో సందర్శించి,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్





మాట్లాడుతూ ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు మరియు భవనల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన పంపింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారనీ, అనంతరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రులు సమీక్షను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.



# ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

### గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలి

ఏటూరునాగారం. ఆగష్టు 9 మేజర్ న్యూస్ సూర్య: ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవము సందర్భంగా శనివారం ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకరటి. ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా ముందుగ ఆదివాసీ నాయకులు, ఐటీడీఏ అధికారులు కలిసి వై-జంక్షన్ దగ్గర ఉన్న కొమురం భీమ్ స్తూపానికి






కొబ్బరికాయలు కొట్టి పూల దండలతో నివాళ్ళు అర్పించి గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఐటీడీఏకు చేరుకున్నారు.అనంతరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసి చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను



అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. రానున్న రోజులలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యం అందరికీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డి. డి. పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్,ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా

# ప్రభుత్వం అడుగులు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వరంగల్, ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా







సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సిఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పరిశీలించిన కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 9 (మేజర్ న్యూస్): ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం ములుగు మండలం ఇంచర్లలో ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క లు ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణ పనులను శంకుస్థాపన చేయనున్నారని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని శాయంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### పోచమ్మతల్లి ఆశీస్సులతో రానున్న రోజుల్లో మోడల్ డివిజన్ గా అభివృద్ధి



హనుమకొండ టౌన్, ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ వాతావరణ నేపథ్యం కలిగిన 31 వ డివిజన్ ని గతపాలకులు నిర్లక్ష్యం చేశారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,నగర కమిషనర్ చౌహాత్ బాజ్ పాయ్ తో కలిసి రూ.90.50 లక్షలతో రైల్వే ట్రాక్ నుంచి పోచమ్మ ఆలయం వరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో స్థానిక నాయకులు సమన్వయం నియోజకవర్గంలో గతంలో కంటే మెరుగైన అభివృద్ధి ఫలితాలను అందిస్తుందని తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మళ్ళీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. శాయంపేట పోచమ్మ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉందని, ఉత్సవాల సమయంలో భక్తులకు అసౌకర్యాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పనులు నిర్ణీత సమయంలో ఉత్సవాల ముందుగానే అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు సత్తు రమేష్, కృష్ణ, రవీందర్, రమేష్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సోదరా నీవు మాకు రక్షా.... మేమంతా నీకు రక్ష

## అన్నా నీకు మేమున్నాం సోదర ప్రేమతో ఆనంద భాష్పాల నడుమ రాఖీ వేడుకలు చిలువేరు సమ్మన్న కు కేసముద్రం మండల ఆడబిడ్డల రక్షా బంధన్

కేసముద్రం,ఆగస్ట్ 09: అక్కా, తమ్ముళ్ళు,అన్నా చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్. రక్త సంబంధీకులు లేకున్నా మన కోసం అండగా నిలిచే ఆప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించు కోవడానికి రాఖీ పౌర్ణమి మంచి సందర్భం. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు.. చెల్లెమ్మా..నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే. అందుకే వారి అనుబంధానికి ప్రతీకగా శ్రావణమాసంలో పౌర్ణమి నాడు రక్షాబంధన్ (రాఖీ) పండగను జరుపు కుంటారు. అటువంటి రక్షా బంధన్ వేడుక కి నిజమైన అర్థం చెప్పారు కేసముద్రం మండల మహిళా సోదరిమనులు.నేను అనాథ ను నాకు ఎవరు లేరు అనే సందర్భములో మేము ఉన్నాం అన్నా నీకు అంటూ,రక్షా బంధన్ తో ఆ అన్న కి రక్ష గా





నిలబడి నిజమైన తో బుట్టువులు కూడా చూపని ప్రేమను ఆదరణ ను చూపారు కేసముద్రం మహిళా మణులు.సమ్మిగౌడ్ ఫౌండేషన్ సమ్మన్నకు ఆడబిడ్డల 'రక్షా'..బంధన్.సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ కేసముద్రం మండలంలో ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకు లా ఆడపడుచు లకి అన్నలా ఏ కష్టం వచ్చిన రెక్కలు కట్టుకొని వాలిపోయి వారికి అండగా నిలిచి నేను ఉన్నాను అంటూ ధైర్యం నింపుతారు.అలాంటి అన్న కష్టాల్లో మేము ఉండలేమా అని 'రక్ష' బంధన్ కట్టి మరింత సోదర బంధాన్ని ఇచ్చి ఆనంద భాష్పాలు నింపారు.కేసముద్రం మండల కేంద్రంలో రక్షా బంధన్ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు భారీ ఎత్తున చిలువేరు సమ్మయ్య గౌడ్ కు రాఖీ లు కట్టి సోదరా..నీవు మాకు రక్షా.. నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు. వారి ప్రేమ అనురాగాలకు మాటలు రాక చిలువేరు కన్నీటి పర్యంతమై నా జన్మంత మీకు రుణపడి ఉంటానని, అండగా నిలబడుతున్న ఆడబిడ్డల పాదాలకు సమ్మి గౌడ్ ప్రణమిల్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

**జిపి భవనం నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు**

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు**

**ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి**

**జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 9, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.శనివారం హైదరాబాద్ డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళి ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ విజేందర్ రెడ్డి, డి ఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# సట్ల వారి కరెన్సీ రాఖీలు



గీసుగొండ ఆగస్ట్ 09 మేజర్ న్యూస్ (సూర్య) : అనురాగం, ఆప్యాయత అనుబంధం, ఆత్మవిశ్వాసం...అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం,ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు రక్షా బంధన్ ఓ చిహ్నం.రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం మండలంలోని కీర్తినగర్ కాలనీకి చెందిన సట్ల సారయ్య కుటుంబం ఆనవాయితీగా రూ.10,50,100 తో తయారుచేసిన కరెన్సీ రాఖీలు తమ సోదరులకు కడుతున్నారు.శనివారం సట్ల సాయి రామ్ కు తమ సోదరీమణులు నేహా,స్నేహ,ఊహ,చక్రిక, హన్సి,మిల్కీ లు రూ.100,200,500 తో చేసిన కరెన్సీ రాఖీలు కట్టారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**రాయపర్తిలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**



రాయపర్తి ఆగస్టు 9 మేజర్ న్యూస్ సూర్య: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఆత్మీయతకు ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో అన్నా చెల్లెలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆడపడుచులు తన అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు మెట్టింటి నుండి పుట్టింటికి వచ్చి తన యొక్క సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు దీవెనలు అందించి స్వీట్లు తినిపించారు సోదరులు ఆడపడుచులకు స్వాగతం పలికి కాళ్లకు నీళ్లు ఇచ్చి వారి యొక్క యోగక్షేమలు తెలుసుకొని ఆనందంగా పలకరించుకున్నారు వదిన మరదలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు రాఖీలు కట్టిన ఆడపడుచులకు కాళ్లు మొక్కి తోచినంత కానుకలు అందించి ఆడపడుచుల దీవెనలు ఆశీర్వాదాలు పొందారు ఈ రక్షాబంధన్ వేడుకలతో గ్రామాలలోని సందడి వాతావరణం నెలకొంది అన్నా చెల్లెలు కలిసి ఆనందంగా కబుర్లు పెట్టుకుండడంతో వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి కలకాలం మీరు ఇలాగే కలిసి మెలిసి ఉండి ఒకరికొకరు కష్టసుఖాలలో తోడుగా ఉంటూ పిల్లాపాపలతో ఆనందంగా గడపాలని తల్లిదండ్రులు దీవెనలు అందించారు తమ యొక్క సోదరుల సంసారాలు పాడిపంటలతో పచ్చని పైరులతో తులతూగుతూ వర్ధిల్లుతూ మాకు తోడునీడగా ఉంటూ మా కష్టసుఖాలలో పాలు పంచుకోవాలని ఏ కష్టం వచ్చినా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి ఉండాలని ఆడపడుచులు దీవెనలు అందించారు అనంతరం రక్షాబంధన్ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న పిండివంటలను ఆరగించి ఆనందంగా గడిపారు



# శ్రీ భద్రకాళీ శరణం మమ

## అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

## ముగిసిన పవిత్రోత్సవాలు



హనుమకొండ , ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుపబడుతున్న పవిత్రోత్స వాలు శనివారం ముగిశాయి. పవిత్రోత్సవక్షతు మహాపూర్ణాహుతి జరుపబడిన అనంతరం అమ్మవారికి పవిత్ర ధారణం జరిపి భక్తులను దర్శనానికి అనుమతించారు. వందలాది మంది భక్తులు పవిత్రలు అలంకరింపబడిన అమ్మవారిని దర్శించి పులకించిపోయారు. భద్రకాళి శరణం మమ అనే నామస్మరణతో దేవస్థానం మారుమ్రోగింది సంవత్సరం మొత్తంలో అమ్మవారికి జరుప వలసిన పూజారాధనములలో అర్చకుల వల్లగాని, భక్తుల వల్లగాని, అధికారుల వల్లగాని సంభవించిన లోటుపాట్లు తెలిసి తెలియక జరిగిన అపచారముల వల్ల సంక్రమించిన పాపము తొలగిపోయి శుద్ధి సంవాదనంతో పాటు అమ్మవారికి జరుపబడిన సంవత్సర అరాధనా సంపూర్ణ ఫలప్రాప్తి జరిగి లోకకళ్యాణం కోసం ఈ పవిత్రోత్సవాలను దేవాలయాలలో జరుపుతారని ఆలయ అర్చకులు తెలిపారు. దేశం మొత్తంలో శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం వైదికాగమనుసారం జరుపబడే పూజా విధానానికి అధారిటీగా ప్రజలు చెప్పుకుంటారు. ఇక్కడ జరిగే ఏ క్రతువైనా, ఉత్సవమైనా, ఆరాధనకైనా శాస్త్రాధారం తప్పకుండా ఉండి తీరుతుంది. కాబట్టి వైదిక ఆగమ అనుయాయులు భద్రకాళి గుడి సంప్రదాయాన్నే ఆచరణలో పెట్టుకుంటారు. శనివారం శ్రావణ పౌర్ణమి రక్షాబంధన కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులకు పురోహితులు రక్షాబంధాన్ని జరిపారు. శ్రావణపౌర్ణమి రోజున పురోహితుడు ప్రజలకు రక్షాబంధనాన్ని జరపాలని భవిష్య పురాణంలో ఉన్నట్లు శ్రీ భద్రకాళి శేషు తమ ప్రవచనంలో తెలిపారు. ఇంట్లో ఆడపడచులతో ఆచారం ప్రకారం రక్షాబంధనం జరుపుకున్నను శాస్త్ర పద్ధతిని అనుసరించి మంత్రోచ్చారణతో పురోహితుడి చేత రక్షయనం జరుపుకోవడం భక్తులు అదృష్టంగా భావించారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలు



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 9, (మేజర్ న్యూస్) : భారత యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో కష్టపడి పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం అందరం కలసి ముందుకు సాగాలని, కష్ట పడిన ప్రతి యూత్ కార్యకర్తకు తగు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. భవిష్యత్ లో యూత్ కాంగ్రెస్ నాయకులకు అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ రుషికేశ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, ములుగు మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, ములుగు టౌన్ ప్రెసిడెంట్ అభి మరియు జిల్లా యూత్ నాయకులు వంశీ, నాంపల్లి సుమన్, ఎడ్ల నరేష్, తిరుపతి, నరేష్, శివ, ఖాజా, రాకేష్, సంపత్, ఖన్ని, మనోజ్, గణేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.





# సి ఎం రేవంత్ రెడ్డికి రక్షా బంధన్ శుభాకాంక్షలు

## రాఖీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

తొర్రూరు ఆగస్టు 9 మేజర్ న్యూస్ ( సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో రాఖీ పండుగ సంద ర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మ ర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శనివారం ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి తిలకధారణ చేసి, రాఖీ కట్టి, సకల సౌభాగ్యాలతో ఆయురారోగ్యాల, తో నిండా నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా ఝాన్సి రెడ్డిని ఆప్యాయంగా పలకరించి ాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్ర మాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాఖీ పండుగ సోదరుడు-సోదరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి ప్రతీక అని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సకల సౌభాగ్యాలతో ఆయురారోగ్యాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

















**రాఖీ వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు**

**మహబూబాబాద్ సూర్య ప్రతినిధి**



# ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి







### ఏజెన్సీ ప్రాంత అధికారులు
### ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి
### గ్రామపంచాయతీ భవనం నుంచి సెక్రటేరియట్ వరకు
### అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు
### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వీసీ లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిల తదితరులు పాల్గొనగా క్యాంపు ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూఅన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్ని కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు.నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించామని, ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కలెక్టర్లు వారంలోగా వివరాలు పంపాలన్నారు . ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న ఆయా సంబంధిత శాఖ లను సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.



# రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: రైతులందరూ రైతు బీమా చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ 5 లక్షల రూపాయల రైతు బీమా చేయిస్తున్నదని రైతులు18 -59 సంవత్సరాలు (14-08-1966 14-08-2007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని, కొత్తగా పాస్ బుక్ జూలై 5 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ అర్హులని అన్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్న రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద చేయించుకోవాలని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







నర్సంపేట, ఆగస్టు 09, మేజర్ న్యూస్ సూర్య: ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి రాబోయే భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నర్సంపేట పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు గిరిజన సాంప్రదాయాలు, నృత్యాలు చేస్తూ అమరవీరుల స్తూపం నుండి పాకాల రోడ్డు లోని కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రపంచానికి నాగరిక తను నేర్పింది ఆదివాసీలేనన్నారు. ప్రకృతిని దైవంగా భావించే సాంస్కృతి ఆదివాసి గిరిజనులదని అన్నారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించేందుకు చేస్తున్న కార్యక్రమాల డాక్యుమెంటేషన్ పక్కగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 13 మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు సందర్శించి పరిష్కార నిమిత్తం తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.గిరిజనుల హక్కులను రక్షిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు.పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొయ్యూరు లో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



మల్హర్, ఆగస్టు 09 మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొయ్యూరు లో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొయ్యూరు ప్రదాన రహదారిపై ఆదివాసీ గిరిజనులు ఆట పాటలతో భారీ ర్యాలీ తీస్తు నత్యాలు, కోలాటాలతో వేడుకలు నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆదివాసీ గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజన ఆదివాసీలు హక్కుల కోసం పోరాటం చేస్తే ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని స్వాతంత్ర్య ఏర్పడి 78 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ కూడా ఆదివాసీ గిరిజనులు బ్రతుకులు మారలేదని అన్నారు. ఆదివాసీ వ్యతిరేక విధానాలను పాలకులు విడనాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనె శ్రీనివాసరావు పాల్గొనగ ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా నాయకులు గుంటి రమేష్, ఎల్.హెచ్.పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు అయూబ్ ఖాన్, కలిమొద్దీన్, ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా, మండల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి

తాడ్వాయి ఆగస్టు 09మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కాటాపూర్ గ్రామానికి మండల నవతెలంగాణ రిపోర్టర్ తమ్మళ్ల సమ్మయ్య గౌడ్ కుటుంబాన్ని శనివారం పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందించమని మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి పాత్రికేయ రంగంలో ఆరితేరి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని అకాల మరణం చెందిన సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు.అలాగె గ్రామానికి చెందిన జూపాక లక్ష్మీ నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించి కొంత నగదు తో పాటు 50 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో మండ్రాతి రాజమౌళి, జాజ చంద్రం, ఇంద్రారపు లాలయ్య,నుశెట్టి రమేష్,దానక నర్సింగరావు, రంగు సత్యనారాయణ,దాయ రోశయ్య,బాసాని రామకృష్ణ, జాజ వెంకన్న, దీలివరీఖాన్,అర్రం కృష్ణ, సాయిరి లక్ష్మీనరసయ్య, లంజపల్లి రాంబాబు,లంజపల్లి వెంకటేశ్వర్లు,పల్లెర్ల మహేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



మంగపేట, ఆగస్టు 9, సూర్య (మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలో శనివారం రాఖీ పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి తమ తమ సోదరులకు రాఖీ కట్టడానికి సోదరీమణులు తరలి వచ్చి రాఖీ కట్టి సంబురాలు జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఈ వేడుకలు జరుపుకుని మిఠాయిలు తినిపించుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




మంగపేట, ఆగస్టు 9, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఆదివాసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆదివాసీ జెండా ఆవిష్కరించి, బోర్ నర్సాపురం నుండి మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మన్యసీమ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కబ్బాక శ్రావణ్, పొదెం మేనక, గొప్ప సమ్మారావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి మరియు వివిధ పార్టీల నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, పొదెం రవీందర్, మద్దెల అంజయ్య, చాద మల్లయ్య, తోలేం నరసింహారావు, పూనెం రాములు, అయ్యోరి యానయ్య, జబ్బ రవి, కల్తీ రామకృష్ణ, పోదెం నాగేష్, జోగ నరేందర్, కబ్బాక లక్ష్మణ్, ఎట్టి సారయ్య, గాజా సమ్మయ్య, కురుసం రమేష్, మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మూతి రవి, కొమరం రవి, ఈసాల సాంబయ్య, తోలేం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేరీ ల్యాండ్‘ స్టేట్ లోవరలక్ష్మి వ్రతం



వెంకటాపురంనూగూరు ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్: అమెరికాదేశంలో, ‘మేరీ ల్యాండ్‘ స్టేట్ లోని, న్యూమార్కెట్ నందు, శ్రావణమాసంలో, శుక్ల పక్షంలో వచ్చే శ్రావణ శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతం, మేరీ ల్యాండ్ స్టేట్ లోని, ప్రతి తెలుగువారి ఇంట, మహిళలు, వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి, నైవేద్యములు రకరకాల పిండి పంటలతో , ఘనంగా పూజలు నిర్వహించారు,







# ఘనంగా జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**సహజ వనరుల పైన సర్వ హక్కులు మాకే**

**హక్కుల అమలు కోసం దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు**

**జై ఆదివాసీ నినాదాలతో హోరేతిన్నారు**

**ఆదివాసీ చట్టాలు అమలు చేయకపోతే**

**స్వయం పాలన ప్రకటించు కుంటాం**

**విద్య, వైద్యం ఉపాధి లకు నోచుకోవడం**

**లేదన్న ఆదివాసీ నాయకులు**

**ఖనిజాల కోసమే ఆదివాసీల పైన దాడులు**

**ఆదివాసీల పైన రాజ్య హింస పెరుగుతోంది**

**ఫ్యూడలిజం, పాసిజం ఆదివాసీల పైన పెరుగుతోంది**

**గూడెల నుండీ వేలాదిగా  తరలి వచ్చిన ఆదివాసీలు**

**సహజ వనరులను కొల్లగోడితే ఊరుకునేది లేదన్న ఆదివాసీలు**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల తమ వైఖరి మార్చు**

**కోవాలన్న ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ**




వెంకటాపురంనూగూరు ఆగస్టు 9 సూర్య మేజర్ న్యూస్:  శరవేగంగా అంతరించి పోతున్న మూల వాసుల పట్ల ఐక్య రాజ్య సమితి ఆందోళన చెందిదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. ఆదివాసీ జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో బోడెబోయిన జయరాం అధ్యక్షతన ఆగష్టు -9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా ఆదివాసీ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కొబ్బరి కాయలు కొట్టినారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్త్సై కొప్పుల తిరుపతి రావు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేశారు. కొమరం భీమ్ దాదకు పూలమాలలు వేశారు. అనంతరం సిఐ ముత్యం రమేష్ ఆదివాసీలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ఆరాధకులు అని కొనియాడారు. ఆదివాసీ నాయకులు ఉయిక శంకర్, కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు, పూనెం రాంచదర్, సిద్దబోయిన సర్వేశ్వర్ రావు, పూనెం ప్రతాప్,  పూనెం సాయి, చింత సమ్మయ్య, చింత సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమనకాండ కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పెట్టి ఆదివాసీల పైన మారణకాండ కొనసాగిస్తున్నారని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఆదివాసీలు తరాలుగా కాపాడిన  సహజ సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోళ్లగొడుతున్నాయని ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ సంపద  పైన సర్వ హక్కులు ఆదివాసీలకే ఉన్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెసా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 20230 గనుల్లో నుండి సహజ వనరులను తోడేస్తున్నారని అన్నారు. 70 శాతం బొగ్గు ఐదో షెడ్యూల్ ప్రాంతం నుండి వెళ్తుతోందని అన్నారు. ఆపరేషన్ కగార్ కాదని ఆపరేషన్ ఆదివాసీలు అని నాయకులు అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని ఆర్ధికంగా ఆదుకునేది ఆదివాసీ సంపదే అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూల వాసుల పైన ముప్పేట దాడులు చేస్తున్నా  న్యాయస్థానాలు, మేధావులు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ఆదిమ తెగల్లో నిరక్షరాస్యత, నిరుద్యోగం శరవేగంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జి ఓ నె. 3 తక్షణమే పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదనారు.  పాలకులు ఆదివాసీలను ఓటు వేసే యంత్రాలూగానే చూస్తున్నారని అన్నారు. కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రధాన రహదారి పైన భారీ ప్రదర్శన చేశారు.  స్వయం పాలన ప్రకటించాలని నినాదాలు చేశారు. సాంప్రదాయ కొమ్ము నృత్యాల తో ప్రదర్శన చేశారు.  వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి పోవాలని నినాదాలు చేశారు. రెండు గంటల పాటు ప్రధాన రహదారి పైన వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నాయకులు పూనెం ప్రతాప్, పర్శిక సతీష్, సోమరాజు, రేగా గణేష్, తురస చంటి, యాసం రాజు, ఉపాధ్యాయులు పాయం నాగేశ్వరావు, ఎట్టి బాబురావు, బుజంగా రావు, పసుల సూర్యల నారాయణ, అందరావు, ప్రణవి, భవాని, అంగన్వాడీ ఉద్యోగులు  వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరణ

తాడ్వాయి ఆగస్టు 09మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను పురస్కరించుకొని  సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల కేంద్రంలో  ఆదివాసి ఆరాధ్య నాయకుడు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం తాడ్వాయి గ్రామ పంచాయతీలో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ కుల పెద్దలు గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో ఆదివాసీ సమస్యలపై గిరిజన అభివృద్ధి,గిరిజన ప్రజా సంక్షేమ పథకాలపై పెసా గ్రామ సభ నిర్వహించి  చర్చించారు.గ్రామ పరిధిలో ఉన్న ఊర కుంట చెరువును కొమరం భీమ్ చెరువు పార్క్ గా నామకరణ చేశారు, ఆదివాసి హక్కుల కోసం ఉమ్మడిగా పోరాడి హక్కులు సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో  కుల పెద్దలు,పంచాయతీ కార్యదర్శి రేగ  రాజశేఖర్,పేస మండల కోఆర్డినేటర్ అలెం నవీన్ కుమార్ మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి,ప్రధాన పూజారి సురేందర్, స్వామి,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు,చర్ప రవిందర్,కల్తీ రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఇర్ప జగన్, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడుమొకాళ్ళ వేంకటేష్ , రామయ్య,బంగారు రమేష్, తాటి నరేష్,సూరబాక ప్రసాద్,ఇట్టం సతిష్. అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ చర్యలకు పాల్పడిన

# సమాచారం అందివ్వాలి



## డి.ఎస్.పి కృష్ణ కిషోర్

**నెల్లికుదురుఆగస్టు9మేజర్ న్యూస్(సూర్య)**

ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేసిన అక్రమ చర్యలకు పాల్పడిన వెంటనే పోలీసులకు సమాచారం అంది ఇవ్వాలని తొర్రూరు డి.ఎస్.పి కృష్ణ కిషోర్ అన్నారు. శనివారంనెల్లికుదురు పరిధిలోనిచిన్న నాగారం గ్రామంలోఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకుడీఎస్పీ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు వారి 60 మంది సిబ్బందితో కలిసి విజయవంతంగా ఉదయం ఐదుగంటలకు కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూఈ సెర్చ్ లో భాగంగా ప్రభుత్వ నిషేధితవ్యాపారాలలోభాగంగా నాలుగు క్వింటాళ్ల బెల్లం,నాలుగువేలలీటర్ల బెల్లం పానకం,20 లీటర్ల ఐడీ లిక్కర్,20వేల విలువైన ఐ ఎం ఎఫ్ ఎల్ ,బండి పాత్రలు నెంబర్ ప్లేట్లు లేని22 బైకులు ఒక ఆటోస్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలు నిష్పక్షపాతంగా అహింస రహితంగాజరగాలని ఎవరైనా అక్రమ చర్యలకు పాల్పడితేసమాచారం అందివ్వాలని అన్నారు. సీసీకెమెరాల నిఘా కారణంగానేరస్తులు భయపడినేరం చేయడానికి వెనకాడతారని సూచించారు. గంజాయి పొగాకు ఐడి లిక్కర్ వంటి మత్తు పదార్థాలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని మన శ్శాంతిని దూరం చేస్తాయని సూచించారు.అపరిచిత వ్యక్తుల ద్వారాఎటువంటి సహాయ సహకారాలు తీసుకోవద్దని తెలియని లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. సైబర్ మోసాలపట్లఅప్రమత్తంగా ఉంటూఏ అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు.నెంబర్ ప్లేట్లు లేని వాహనయజమానులు తక్షణమే వాహనాలకు సరైన డాక్యుమెంట్లు ఏర్పాటు చేసుకోవాలని,లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖ ప్రజలభద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ అందుబాటులో ఉంటుందని,ప్రజలు కూడా చట్టనియమాలు పాటిస్తూ నేర రహిత సమాజాన్ని నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోసర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్,ఎస్సై రమేష్ బాబు,దంతాలపల్లి ఎస్సై రాజు, నరసింహులపేట ఎస్సైసురేష్,పెద్ద వంగర ఎస్సై క్రాంతి కుమార్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్



**నెల్లికుదురు,ఆగస్టు,9మేజర్ న్యూస్ (సూర్య)**

అనుబంధాల పర్వం... మమత రాగాల మేళం శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున అన్నచెల్లెల మధురబంధాన్ని స్మరించుకునేఆత్మీయపండగ రక్షాబంధన్ అని సోమవారం మండల కేంద్రతోపాటు వివిధ గ్రామాలలో రక్షాబంధన్ ఘనంగా నిర్వహించుకున్నారు. రాఖీ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమిగా పిలుస్తారని ఈ పండగని మొదటగా ఉత్తర పశ్చిమ భారతంలోజరుపుకునే వారు ఇప్పుడు దేశమంతా ఏకమై ప్రేమానురాగాలతో ఈ పర్వాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. సోదరి తనసోదరుడి మణికట్టు కి రాఖీ కట్టి ఆయురారోగ్యాలు కలగాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాక్షిస్తుంది. ప్రతిగా సోదరుడు జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇస్తాడు. రాఖీ పేరు చెప్పినట్లే రక్షణ బంధం. రాఖీ పౌర్ణమి ధనిక పేద తేడా లేకుండా, కుల మత భేదాభిప్రాయాలు దాటుకుని జరుపుకునే పండగ, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి సోదరి తన అన్నకి తమ్మునికి రాఖీ కట్టి నీకు ఎల్లప్పుడూ చల్లని నీడలా ఎల్లప్పుడూ ఉండాలిసోదరా అని ఆకాంక్షిస్తుంది. అన్నలు కూడా నీ కష్టసుఖాల్లో నీ వెంటే ఉంటానని హామీ ఇస్తారు. రాఖి కేవలం దారపు కట్టు కాదు, అది ప్రేమ రక్షణ మమతల బంధం భారతీయ సంస్కృతిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే పవిత్ర పర్వదినం.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

**కేసముద్రం,ఆగస్టు 9**



: కేసముద్రం మున్సిపాలిటీ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అన్నా చెల్లెలు, అక్క, తమ్ముళ్ల మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా జరుపుకునే రక్షాబంధన్ పురస్కరించు కొని కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన నాగనబోయిన సిద్ధార్థ్ యాదవ్ కు తన సోదరీమణులు సింధు యాదవ్, సృష్టి యాదవ్, కోడలు, బంగారు తల్లి వర్ణిక యాదవ్ రాఖీలు కట్టి తమ ప్రేమ, ఆప్యాయతను పంచుకున్నారు.



# మిన్నంటిన రాఖీ పండగ వేడుకలు

## ఇంటింటా రాఖీలతో ఆడపడుచుల ఆనంద హేళ

## రాఖీ పండగ వాతావరణంలో పిల్లలు పెద్దల కోలాహలం



**ఆత్మకూరు ఆగస్టు 09, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోనూ, మండలంలోని నీరుకుళ్ళ,పెంచికలపేట, కామారం, పెద్దాపురం, అక్కంపేట, అగ్రంపాడు, చౌళ్ళపల్లి, మలకపేట, కొత్తగట్టు , గూడెప్పాడు గ్రామాలలో, గల్లి గల్లీ లోనూ రాఖీల దుకాణాలతో ఆడపడుచుల సందడి తో రక్షాబంధన్ వేడుకలు గణనీయంగా జరుపుకున్నారు .రాఖీ పండుగ, భారతదేశంలోని ముఖ్యమైన సాంస్కృతిక పండుగలలో ఒకటి. ఈ పండుగ ద్వారా సోదరి తన సోదరుడికి రక్షణకవచంగా రాఖీ కట్టడం ద్వారా ప్రేమ, విశ్వాసం, రక్షణ అనే విలువల్ని వ్యక్తపరుస్తుంది. సోదరుడు తన సోదరికి జీవితాంతం రక్షణ కల్పించడానికి ప్రతిజ్ఞ చేస్తాడు. ఇది కేవలం కుటుంబ సంబంధాలను బలపరచే పండుగ మాత్రమే కాకుండా, మానవ సంబంధాలలోని ఆత్మీయతను పరోక్షంగా బోధించే పండగ.ఈ పండుగకు సామాజిక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. ఇది మనం ఒకరినొకరం గౌరవించుకోవడం, రక్షించుకోవడం అనే భావనను గుర్తు చేస్తుంది. రాఖీ పండుగ అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, హృదయాలను కలుపు అనుబంధాల ఉత్సవం.



## రైతు భీమా దరఖాస్తులకు ఆహ్వానం..

**కేసముద్రం, ఆగస్టు 9:**

భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు (5 జూన్ 2025 వరకు ) రెవెన్యూ పట్టా కాని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కాని వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కేసముద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి బి వెంకన్న తెలిపారు.ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదని, రైతు బీమా లో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి శాతం ఆగస్టు 12వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు.18 నుంచి 59 సంవత్సరాల వరకు వయసుగల రైతులు మాత్రమే అర్హులని (14-08-1966 నుండి 14-08-2007 వరకు), రైతు బీమా అప్లికేషన్ ఫారం,రైతు పట్టా పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డ్ ను తీసుకుని రైతులు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న రైతులకు సూచించారు.

## వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**దేవరుప్పుల ఆగస్టు 09 మేజర్ న్యూస్ (సూర్య):**



వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారికి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరావు సమక్షంలో అవార్డుల ఎంపిక జరుగు తున్నట్లు వల్లూరి ఫౌండేషన్ ఇండియా సెక్రెటరీ దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఈనెల 17న రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క ఎమ్మెల్సీ విజయశాంతి ఓయు ప్రొఫెసర్ కాసిం సినీ ప్రముఖులు బాబు మోహన్ అలీ సుమన్ తదితర ప్రముఖులు పాల్గొని అవార్డులను అందజేస్తారని తెలిపారు. సామాజిక, సేవా పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా రంగం, కళ, విద్య, వైద్యం, వ్యాపారం, సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర రంగాలలో సదిభావంతులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్యర్యంలో అందజేసే ఎన్టీఆర్ సేవారత్న అవార్డు, రతన్ టాటా సేవా రత్న అవార్డు, మదర్ తెరిసా సేవా రత్న అవార్డు, సావిత్రిబాయి పూలే సేవా రత్న అవార్డు, జ్యోతిరావు పూలే సేవా రత్న అవార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న అవార్డు, స్వామి వివేకానంద సేవా రత్న అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవా రత్న అవార్డు, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవా రత్న అవార్డు, ఎస్పీ బాలసుబ్రమణ్యం సేవా రత్న అవార్డు, దళిత రత్న అవార్డు, పద్మ చక్ర అవార్డు, గౌరవ డాక్టరేట్ తదితర పేరుగాంచిన అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందని యేసుపాదం తెలిపారు. ఈ అవార్డుల ఎంపిక కోసం ఈనెల13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నాయని ఆసక్తి గల ప్రతిభావంతులు పూర్తి వివరాలకు 93810 13197 గల సెల్ నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

## బాలింతలకు బ్రెడ్స్, పండ్ల పంపిణీ

**మహబూబాబాద్ ఆగస్టు 09 మేజర్ న్యూస్ (సూర్య)**

పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా శిశువులకు రోగనిరోధక శక్తిని ఇచ్చిన వారమవుతామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న తెలిపారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యులు పారుపల్లి రమేశ్ బాబు, రాగ సుద దంపతుల పెళ్లి రోజు పురస్కరించుకొని మానుకోట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వీరన్న అధ్యక్షత వహించి మాట్లాడాతూ పుట్టిన కొద్ది సమయంలోనే శిశువుకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. తద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచేందుకు దోహదపడుతుందని చెప్పారు. క్లబ్ జోన్ చైర్మన్ మాధవపెద్ది వెంకట్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ ఎం ఓ డాక్టర్. బి. జగదీశ్వర్ మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇలాంటి కార్యక్రమంతో బాలింతలకు అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వచ్చిన రమేశ్ బాబు దంపతులను అభినందించారు. ఈమేరకు దంపతులను క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి సిస్టర్స్ రమేశ్ బాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ బాధ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, డాక్టర్ వి. జగన్మోహన్ రావు, క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసి హక్కులను పరిరక్షించాలి



**-జేఏసీ చైర్మన్ -వర్స ప్రకాష్.**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 9.**

బయ్యారం మండలంలో శనివారం ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం, కొత్తపేట గ్రామాలలో కొమరం విగ్రహం వద్ద ఘనంగా నివాళులు కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట గ్రామంలో కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయంతో కొత్తపేట కరెంట్ ఆఫీస్ నుండి గంధంపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి బయ్యారం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి కోదండరాం ఫంక్షన్ హాలులో జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, పూనేం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్, ఈస వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ, వట్టం ఉపేందర్ రాష్ట్ర అధ్యక్షులు, వేప సీతయ్య బిజెపి రాష్ట్ర సభ్యులు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి హక్కుల దినోత్సవం రోజున హక్కుల పరిరక్షణకై ఆదివాసి సమాజం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తీర్మానాన్ని ట్రైబుల్ అడ్వైజర్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్%శీ% రాష్ట్రపతి కీ పంపడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రమణ లక్ష్మయ్య, పొడుగు శ్రీనాథ్, ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జా, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఊకె పద్మ, టీచర్ యూనియన్ కోటయ్య, నారాయణ, నారాయణమ్మ, బయ్యారం, జేఏసీ వైస్ చైర్మన్ అలెం కృష్ణ, జేఏసీ కన్వీనర్ సనప సోమేశ్, వివిధ గ్రామ పంచాయతీల దొర, పటేల్ రాజకీయ నాయకులు, ఆదివాసి ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం...

## అడవులు, పోడు భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి....

## రాజ్యాంగ హక్కులను కాపాడాలి...

## భూక్యా హరి నాయక్

**మహబూబాబాద్ ఆగస్టు 09 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ ఆ సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరినాయక్ మాట్లాడుతూ 1994 లో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా గిరిజన హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఇది కేవలం జ్ఞాపక దినం కాదు మన హక్కులు, భూములు, అడవులు, సంస్కృతి, భాష, ఆచారాలను కాపాడుకునే సంకల్ప దినం అని తెలిపారు. ప్రస్తుతం గిరిజనుల భూములు, అడవులు, హక్కులు పెట్టుబడిదారులు, కార్పొరేట్ల చేతికి వెళ్లే ప్రమాదంలో ఉన్నాయన్నారు. మన సంప్రదాయ జీవన విధానాన్ని, ప్రకృతి ఆరాధనను, మన భవిష్యత్తు తరాల స్వేచ్ఛను కాపాడటం మన అందరి బాధ్యతని, కొమరం భీమ్, సేవలాల్ మహారాజ్, ఠాను నాయక్ స్ఫూర్తితో ఐక్యమై, గిరిజన హక్కుల కోసం కలిసికట్టుగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్యా కళ్యాణ్, వంకుడోత్ వెంకన్న, బదావత్ సురేష్, నాగరాజు, జి.కృష్ణ, బానోత్ పింప్లి, లకవత్ లక్ష్మణ్, బనోత్ భద్రు, నునవత్ సుందర్, భూక్యా నాగరాజు, అనిత తదితరులు పాల్గొన్నారు.




## వార్త రిపోర్టర్ సుమన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 9,**



మండల కేంద్రంలోని బయ్యారం వార్త రిపోర్టర్ సంకపల్లి సుమన్ రెడ్డి వారి మాతృమూర్తి లక్ష్మమ్మ గత నెల 14వ తారీఖున అనారోగ్య కారణంతో మృత్యువాత పడిన విషయాన్ని తెలుసుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రతికున్న రోజుల్లో ఎవరికి ఎంత మంచి చేశామో అదే చివరకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి టిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, సునిల్ నాయక్, ఇంద్రారెడ్డి, బాలకృష్ణ, గోపాల్ నాయక్, చిరంజీవి, కృష్ణ నాయక్, విజయ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**పాలకుర్తి ఆగస్ట్ 09 మేజర్ న్యూస్ (సూర్య)**
జంజిరాల పౌర్ణమి (నూలు పోగుపౌర్ణమి)ని పురస్కరించుకొని సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో గల పద్మశాలిలు భక్త మార్కండేయ మహర్షికి సమర్పించే పట్టు వస్త్రాలను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, చిలుకమారి ఉప్పలయ్య ఇంటి నుండి పద్మశాలిలు బ్యాండ్ మేళాలతో గుడివాడ చౌరస్తాలో గల ఓంకారేశ్వర ఆలయం(పంచగుళ్ల) దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు, తదనంతరం ఓంకారేశ్వర ఆలయం(పంచగుళ్ల) దేవాలయ ఆలయ అర్చకులు గంగు దీపక్ శాస్త్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామికి పంచామృత భిషేకం ,గణపతి హెూమము, యజ్ఞోపవిత ధారణ జరిపారు, అనంతరం పద్మశాలి లు అధికంగా జంజిరాలను. యజ్ఞోపవితాదారణ చేసి, గాయత్రీ మంత్రం షోడశ ఉపచార పూజతో, మార్కండేయ పూజతో ఉచ్చరించి భక్తి శ్రద్ధలతో జంజిరాలను ధరించారు. నూలు పోగు ఉద్భవించిన పవిత్రమైన నూలు పౌర్ణమి, రక్షా బంధన్ ను పట్టణ పద్మశాలిలు ఘనంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలోపాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, పోపా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య , చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కూరపాటి సుదర్శన్, కోశాధికారి చిలుకమారి సోమేశ్వర్, చిదురాల మార్కండేయ, చిలుకమారి వరప్రసాద్,కాటబత్తిని సోమేశ్వర్, వైట్ల పుండరీకుడు, పెనుగొండ వెంకటేశ్వర్లు,మేడారపు రామస్వామి,మేడారపు సోమనారాయణ,గజ్జెలి వెంకన్న, వల్లాల గౌరయ్య, ఎనగందుల శ్రీనివాస్, గూడెల్లి సోమశేఖర్, ఉపేందర్, చిలుకమారి రమేష్, వైట్ల శ్రీహరి, సత్యం, చిలుకమారి సమ్మయ్య, పెనుగొండ గౌరయ్య, సోమనాదం, ఉప్పలయ్య, వల్లాల స్వామి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి పోరాట దినోత్సవం

**గార్ల అగష్టు 9 మేజర్ న్యూస్ ( సూర్య )**




ప్రపంచ ఆదివాసుల పోరాటం దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహాన్ని ఏఐటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకులు జీ సక్రు మాట్లాడుతూ సామ్రాజ్యవాద విధానంపై విల్లు ఎక్కుపెట్టిన బీర్సా ముండా గుండాధర్ ఖాన్ సింధు కొమరం భీమ్ రాంజీ గుండుల పోరాటాలు నేటితరం ఆదర్శం తీసుకొని ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాన్య వెంకట నర్సు మనోహర్ శంకర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివి బాలికల పాఠశాలలో

# రక్షాబంధన్ వేడుకలు.

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ తిరుపతి.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 9.**
మండలంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా బయ్యారం ఎస్సై తిరుపతి కి మండల కేంద్రంలోని కేజీబివి బాలికల పాఠశాలలో బాలికలతో రాఖీ పండుగ జరుపుకునేందుకు ఎస్సై తిరుపతి ని ప్రత్యేకంగా శనివారం ఆహ్వానించారు. ఆహ్వానాన్ని పురస్కరించుకొని, ఎస్సై తిరుపతి బాలికల హాస్టల్ కు చేరుకొని బాలికలతో రాఖీలు కట్టించుకొని, రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా బాలికల మహిళల రక్షణకై పోలీసులు తోబు ట్టుల్లా పనిచేయాలని,తమ ఆపద సమ యంలో త్వరగా స్పందించి మమ్మల్ని రక్షించి న్యాయం చేయాలని ఎస్సైని కోరారు. ఓ అన్నలా,సోదరుడిలా ఆదుకోవాలని ఎస్సైని విద్యార్థినీలు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,సిఆర్టి,పీజీ సిఆర్టి,నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి జంధ్యాల పూర్ణిమ

**గూడూరు ఆగస్టు 9 మేజర్ న్యూస్(సూర్య ):**



మండలంలోని అప్ప రాజు పల్లి గ్రామంలోని శ్రీరాములవారి ఆలయంలో శనివారం రోజున (రాఖీ పౌర్ణమి) జంధ్యాల పూర్ణిమ సందర్భంగా గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజాల(జంధ్యాలు) మార్పించి ఆలయ పూజారి అర్చన చేసి గాయత్రి మంత్రం చదివించి, జంధ్యాల పూర్ణిమ యొక్క ప్రాధాన్యతను తెలియజేసి పద్మశాలీలు అనుసరించాల్సిన నియమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి అధ్యక్షులు వేముల నారాయణ, కోశాధికారి వేముల రవీందర్, వేముల పుల్లయ్య,దర్గయ్య,వీరన్న, వెంకటేశ్వర్లు, పుల్లయ్య ,రాజయ్య, రాజశేఖర్, గుండు సత్యం, పట్టాభి రామస్వామి, పట్టాభి లక్ష్మయ్య,వెంకన్న,లోకేష్, అభి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంట రాఖీ పౌర్ణమి

**డోర్నకల్ ఆగస్టు09:మేజర్ న్యూస్ (సూర్య)**
మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్.కవిత డోర్నకల్ నియోజకవర్గంలో రాఖీ సందర్భంగా తన తండ్రి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు తన సోదరులు డోర్నకల్ యువ నాయకులు రవిచంద్ర, రాజేంద్రప్రసాద్ కు తన నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన నాయకులకు కార్యకర్తలకు రాఖీ కట్టి సోదర భావం చాటుకున్నారు



## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, ఆగస్టు 9.**




బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ చైర్మన్ వేనిగల్ల రవి కుమార్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం చేతన ఫౌండేషన్ సహకారంతో 50 కుట్టుమిషన్లు 50 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళు,స్వయం ఉపాధి కోసం 50 మందికి కుట్టు మిషన్లు,చిరు వ్యాపారస్తులకు 50 మందికి నాలుగు చక్రాల తోపుడు బండ్లు. 60 మందికి కృత్రిమ పాదాలు ఫౌండేషన్ తరపున అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్,సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన,చేతన ఫౌండేషన్ సభ్యులు వెంకటేశ్వరరావు,దొడ్డ సీతారామయ్య, తాతా గణేష్,చంద్రకాంత్ నవీన్,ఎస్.కె రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇంట రాఖీ పౌర్ణమి

**పాలకుర్తి ఆగస్ట్ 09:మేజర్ న్యూస్ (సూర్య)**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర సోదర సోదరిమనులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్కా-చెల్లెళ్ళ బంధం అపురూపం, ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలతో ఉండలని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఆయన సోదరీమణులు తక్కళ్లపెల్లి అనంతలక్ష్మి, బియ్యాల నళినిదేవి, తక్కళ్లపెల్లి వారిజా లు రాఖీ కట్టారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**పాలకుర్తి ఆగస్ట్ 09(మేజర్ న్యూస్ సూర్య):**

సోదరీ సోదరుల ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పౌర్ణమిని శనివారం పాలకుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు అంబరాన్నంటాయి. అక్కాచెల్లెళ్లు వారి సోదరులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటగా, సోదరులు వారికి కానుకలు ఇచ్చారు. మెట్టినింటి నుంచి పుట్టింటికి రాఖీలు కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. దీంతో పాలకుర్తి రాజీవ్ చౌరస్తా స్వీట్ షాపులు, వివిధ దుకాణాలు రద్దీగా మారాయి.

## గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్ ఆగస్టు 9 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 16 న ఆవిష్కరించనున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ గోడపత్రికను శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, ప్రధానకార్యదర్శి ముత్యం వెంకన్నగౌడ్, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘ ప్రముఖులు, బాధ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 65వ యువజన కాంగ్రెస్

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...




**పాలకుర్తి ఆగస్ట్ 09 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని అని అన్నారు. అలాగే నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఒక పార్టీకి అత్యధికంగా యువత ఉన్న అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, కరోనా కష్టకాలంలో దేశం మొత్తం మీద అంతో కొంతో సహాయం చేసిన పార్టీ అనుబంధ సంఘాలు ఏదైనా ఉంది అంటే అది యువజన కాంగ్రెస్ అని, అలాగే ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని అధికారంలో ఉన్న బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, అలాగే యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే అని తెలిపారు. అలాగే పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ మాట్లాడుతూ యువత కాంగ్రెస్ కి వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అన్ని విధాలుగా పోరాటాలు చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, పెద్దవంగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని శ్రావణ్, శ్రీధర్,అశోక్, పులి వేణు, మధు, భాస్కర్, రవి, హరి చందర్, మహేందర్, వెంకన్న, లోడంగి అశోక్, వినోద్, సురేష్, రాజేష్, బాలెంల ఉమేష్, సంతోష్, సాయి, శిరీష్, కృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల రక్షణకై పోరాడుదాం

**మహబూబాబాద్ ఆగస్టు 09 మేజర్ న్యూస్ (సూర్య)**

సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ






పోరాట దినోత్సవం పార్టీ జిల్లా నాయకులు సిద్దబోయిన జీవన్ అధ్యక్షతన మహబూబాబాద్ పట్టణం లోని పార్టీ ఆఫీసు లో ఘనంగా నిర్వహించారు. కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినం జరుపుతున్నారన్నారు. ఆదివాసీలు ప్రపంచంలో అడవులలో క్రూరమృగాల మధ్యన వేల సంవత్సరాలుగా జీవిస్తున్నారని,పోడు వ్యవసాయం,కొండ వ్యవసాయం చేసుకుంటూ ఆదివాసీలు జీవనం సాగిస్తున్నారన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పించిందని, పేసా చట్టం,అటవీ హక్కుల చట్టం,1/70 చట్టం తో పాటు మరికొన్ని హక్కులను కల్పించిందన్నారు.నేడు ఆదివాసీలకు రక్షణగా వుండాల్సిన ప్రభుత్వాలు ఆదివాసీ చట్టాలను,హక్కులను తుంగలో తొక్కి ఆదివాసీలను అడవుల నుండి వెల్లగొట్టే కుట్రలు చేస్తుంన్నాయన్నారు.ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో 46 రకాలకు పైగా అనేక ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదలను కార్పొరేట్ శక్తులకు, పారిశ్రామిక వేత్తలకు, అప్పనంగా కట్టబెట్టడం కోసం కుట్రలు చేస్తుంన్నాయని, ఇందులో భాగంగానే ఆదివాసీలకు,వాళ్ళ హక్కులకి రక్షణగా వున్న విప్లవ కారులను అనిచి వేస్తుందన్నారు.ఆపరేషన్ కాగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మధ్య భారతంలో ఆదివాసీలపై, వాళ్లకు అండగా ఉన్న విప్లవకారులపై పార మిలటరీ బలగాలతో దాడులు కొనసాగిస్తూ భూటకపు ఎన్ కౌంటర్ పేరుతో నిర్ధాక్షణ్యంగా కాల్చి చంపుతున్నారని అన్నారు. దేశంలో మేదావులు సైతం ఆపరేషన్ కగారుని ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఆదివాసీలపై,దాడులు కొనసాగిస్తుందన్నారు.ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి ఆదివాసీల చట్టాలను, హక్కలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల జిల్లా, మండల నాయకులు అరెం కోటమ్మ, ఎస్ కె.మదార్, యం డి.షర్పుద్దిన్, బండపల్లి వెంకటేశ్వర్లు, కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి,జోగా రణధీర్, జాటోత్ బిక్షపతి,చిట్టిబాబు,వంగూరి వెంకన్న,జవ్వాజి బాలయ్య. సట్ల యాకయ్య,కవిత, గణేష్,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాఖీ వేడుకలు

**డోర్నకల్ ఆగస్టు09: మేజర్ న్యూస్ (సూర్య)**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కేంద్ర మంత్రివర్యులు బండి.సంజయ్ గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ డోర్నకల్ నియోజకవర్గ యువ నాయకులు దేవిక నరేష్ నాయక్



## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**భీమదేవరపల్లి, ఆగస్టు 09(మేజర్ న్యూస్ సూర్య):**



సోదరీ సోదరుల ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పౌర్ణమిని శనివారం భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు అంబరాన్నంటాయి. అక్కాచెల్లెళ్లు వారి సోదరులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటగా, సోదరులు వారికి కానుకలు ఇచ్చారు. మెట్టినింటి నుంచి పుట్టింటికి రాఖీలు కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. దీంతో ముల్కనూర్ బస్టాండ్, స్వీట్ షాపులు, వివిధ దుకాణాలు రద్దీగా మారాయి.

## గణపతి ఆలయంలో రాఖీ సంబరాలు

**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు 09):-**

జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద ఉన్నటువంటి గణపతి ఆలయంలో రాఖీ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చెల్లోజు అక్షయ, చెల్లోజు నిక్షిత, గణపతి ఆలయంలో పూలమాలలతో స్వామివారిని అలంకరించారుచి దీప దూప నైవేద్యంతో సమర్పించి స్వామివారికి రాఖీ కట్టి గణపయ్య కర్ణ కటాక్షాలు భక్తులందరి మీద ఉండాలని కోరారు. కృష్ణ బావి వద్ద ఉన్న గణపయ్య గత 30 సంవత్సరాలుగా సంబరాలను నిర్వహిస్తున్నారు కోరిన కోరికలు నెరవేర్చేవాడు అని వాడకట్టు భక్తులు తెలుపుతున్నారు,

### జాతీయ స్థాయికి తైక్వాండో పోటీలకు

# గురువు శిష్యురాలు ఎంపిక



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు 09):-**
ఇటీవల హైదరాబాద్లో స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ నిర్వహించారు అందులో జనగామ జిల్లాకు చెందిన టైక్వాండో మాస్టర్ ఎండి అబ్బాస్ శిషులు బానోతు రుద్ర ఇద్దరూ గోల్డ్ మెడల్ సాధించి సెలెక్ట్ కావడం జరిగింది. ఈ నెల ఆగస్ట్ 31 నుండి సెప్టెంబర్ 2 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జాతీయస్థాయి టైక్వాండో లో పాల్గొనబోతున్నారు టైక్వాండో గౌరవ అధ్యక్షులు చిట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మెడల్ సాధించిన గురు శిష్యురాలు ఇద్దరికీ కంగ్రాట్యులేషన్స్ జనగామ జిల్లా పేరుని మంచి గుర్తింపు తీసుకొస్తున్న మాస్టర్ ని అభినందించారు జనగామ జేఏసీ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ఇప్పటివరకు జనగామ జిల్లాకి టైక్వాండో లో ఎన్నో మెడల్స్ సాధించారు ఇక జరగబోయే కాంపిటీషన్లో కూడా మంచి మెడల్స్ సాధించాలి. తొలిసారిగా గురు శిష్యురాలు ఇద్దరు జాతీయస్థాయి కి సెలెక్ట్ కావడం సంతోషంగా ఉంది జాతీయస్థాయిలో మెడల్ సాధించాలని జనగామ జిల్లా పేరుని నిలబడ్డారని అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గన్ను కార్తీక్ సుభాష్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు,మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ నాకు సపోర్ట్ చేసిన నా మిత్రులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు,

### అక్క చెల్లెల్లు అన్నతమ్ముల అనుబంధానికి

# ప్రతీక రక్షాబంధన్



**నర్సింహుల పేట ఆగస్టు 9 మేజర్ న్యూస్ సూర్య**

అక్క చెల్లెల్లు అన్న తమ్ముడుల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్. శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో అక్క చెల్లెలు అన్న తమ్ముడు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆడపడుచులు తన అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు మెట్టింటి నుండి పుట్టింటికి వచ్చి తన యొక్క సోదరులకు రాఖీలు కట్టి అక్క చెల్లెల్లు అన్నతమ్ముల రక్త సంబంధానికి,ఆత్మీయతకు రక్షాబంధన్ ఒక ఉక్కు కవచంలా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. పుట్టినిల్లు ఎల్లప్పుడూ కళకళలాడుతూ ఉండాలని దీవించారు. అనంతరం ఆశీర్వాదాలు తీసుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. ఆడపడుచుల యోగక్షేమాలు తెలుసుకొని సరదాగా గడిపారు. ఆడపడుచులకు అన్నతమ్ములు తోచినంత కానకలిచ్చి అక్కాచెల్లెళ్లను ఆశీర్వదించారు.



## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**కేసముద్రం, ఆగస్టు 9:**



యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ కేసముద్రం మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెరుమాండ్ల చరణ్ గౌడ్, మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మహబూబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మిట్ట గడుపుల యాకూబ్, మండల యూత్ ఉపాధ్యక్షులు సమీర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి కాసు సతీష్ , మండల యువజన నాయకులు కొండేటి కళాధర్, హరికృష్ణ, అభి,దినేష్, సందీప్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.